సంపుటి: 1 | సంచిక: 157 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in గురువారం, 05 జనవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# ఇక గ్రామ సచివాలయాల్లో స్పందన

**మధ్యాహ్నం మూడు నుండి ఐదు వరకు సమస్యల పరిష్కారం కోసం వినతులు**

**సచివాలయ అధికారులతో సీఎం జగన్ సమీక్ష**

అమరావతి జనవరి 4(యదార్థవాది)పరిపాలనలో విప్లవాత్మక మార్పుల కోసం గ్రామ, వార్డు సచివాయాలను ఏర్పాటు చేశామని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివరించారు. చివరిస్థాయి వరకూ సమర్థవంత మైన డెలివరీ మెకానిజమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశామని చెప్పారు. ఇలాంటి వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని.. సరైన ఎస్ఓపీలు, పర్యవేక్షణ లేకపోతే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. సిబ్బంది హాజరు దగ్గర నుంచి.. అన్నిరకాలుగా పర్యవేక్షణ ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటలవరకూ స్పందన నిర్వహించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం సిఎం అధికారులతో సమీక్షించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిపై విభాగాల వారీగా మండల స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి. ఎవరెవరు ఏం చేయాలన్నదానిపై చాలా స్పష్టత ఉండాలి. విధులు, బాధ్యతలపై ఎస్ఓపీలు ఉండాలి. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. అర్జీల పరిష్కారం ముఖ్యమైనది. వాటి




పరిష్కారంలో నాణ్యత ఉండాలి. ఒకే అర్జీ మళ్లీ వచ్చినప్పుడు మళ్లీ అదే వ్యవస్థ దాన్ని పరిశీలించే బదులు.. ఆ పై వ్యవస్థ పరిశీలన చేసి ఆ అర్జీని పరిష్కరించాలి. రీ వెరిఫికేషన్ కోసం పైవ్యవస్థకు వెళ్లడం అన్నది ప్రధానం. ఈ అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగన్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖాధిపతుల నుంచే ఇది అమలు అయితే, కింది స్థాయిలో అందరూ అమలు చేస్తారు. దీనివల్ల సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల వినతులకు సంబంధించిన పరిష్కారంపై దృష్టిపెడతారు. లేకపోతే అంతిమంగా ఇబ్బందులు పడేది ప్రజలే. సుస్థిర ప్రగతి లక్ష్యాలపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అవగాహన కల్పించాలి. అప్పుడే మిగతా2లో

# తెలంగాణలోకి కరోనా ఎక్స్‌బీబీ15 వేరియంట్

**అమెరికా, యూకేల్లో వేగంగా వ్యాప్తి..**

**రాష్ట్రంలో 3, దేశంలో 6 కేసులు నమోదు**



హైదారాబాద్ జనవరి 4,(యదార్థవాది) అమెరికా, ఇంగ్లండ్ లో కరోనా వేవ్ కి కారణమైన కొవిడ్ సూపర్ వేరియంట్ ఎక్స్ బీబీ 15 తెలంగాణకు చేరుకుంది. రాష్ట్రంలో ఇలాం టి కేసులు మూడింటిని గుర్తించినట్టు హైదరాబాద్ లోని జన్యు ఆధారిత ప్రయోగశాల తెలిపింది. ఇలాంటి కేసులు దేశంలో ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్, మిగతా2లో

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ



న్యూఢల్లీ జనవరి4(యదార్థవాది) కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి సోనియా గాంధీ ఇవాళ గంగా రామ్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. రొటీన్ చెకప్ కోసం ఆమె హాస్పిటల్ వెళ్లినట్లు తెలుస్తోంది. సోనియా కూతురు ప్రియాంకా ఆమెతో ఉన్నారు. శ్వాసకోస ఇన్‌ఫెక్షన్‌తో సోనియా బాధపడుతున్నట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. మంగళవారం నుంచి సోనియా ఆరోగ్యం క్షీణించినట్లు సమాచారం ఉంది. దాని వల్లే జోడో యాత్ర మధ్యలో నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకాలు, ఢిల్లీకి వచ్చినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర ప్రస్తుతం యూపీలోకి ఎంటరైన విషయం తెలిసిందే.



# వైఎస్ తరహాలో అధికారం సాధించాలి

- తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గొడవలు జరగడం సర్వసాధారణం
- కాంగ్రెస్‌లో చేతులే కాదు మనసులు కూడా కలవాలి
- కాంగ్రెస్ సీనియర్లకు రేవంత్ పరోక్ష చురకలు
- నాడు వైయస్సార్ అందరినీ కలుపుకు పోయేవారు
- రేవంత్ బట్టిల మధ్య డైలాగ్ వార్
- కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా పోరాటానికి పిలుపు

హైదరాబాద్ జనవరి 4(యదార్థవాది) తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గొడవలు జరగడం సర్వసాధారణం అని అవన్నీ సమసిపోవడం, మళ్లీ తామందరూ కలిసిపోవడం సహజమేనని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌లో చేతులే కాదు తమ మనసులు కూడా కలవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు నష్టం జరిగే చర్యలకు ఎవరూ పాల్పడరని చెప్పారు. పెద్ద దిక్కులేని వ్యవస్థ దెబ్బతింటుందని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు జానారెడ్డి, సంపత్ కుమార్‌ల విజ్ఞప్తి తాను ఆమోదిస్తున్నానని చెప్పారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని కొందరు కావాలనే కించపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. రక్తం గడ్డ కట్టే చలిలో కూడా ఆయన దేశ ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. దేశ రాజకీయాలు, బీజేపీ అరాచకాలు, మతతత్వ శక్తుల గురించి ఎన్నోసార్లు మాట్లాడుకున్నామని.. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను అందరూ గమనించాలని రేవంత్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రతి పౌరుడు స్వేచ్ఛగా బతకాలన్నారు. ప్రజలు తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఒకే కుటుంబపాలన కోసం తెలంగాణను మిగతా2లో

# హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడుల కలకలం

**ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌పై ఏకకాలంలో సోదాలు**



హైదరాబాద్,జనవరి4 (యదార్థవాది):హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడులు కలకలం రేపాయి. ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌పై ఏక కాలంలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలిలోని ఎక్సెల్ గ్రూప్ మిగతా2లో

# మెట్రో స్టేషన్ లో 70 ఏళ్ల వృద్ధురాలి ఆత్మహత్య

- ఎర్రగడ్డ స్టేషన్ పై నుంచి దూకిన వృద్ధురాలు
- వృద్ధురాలిది మహబూబాబాద్ జిల్లా మక్తల్ గా గుర్తింపు
- కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన పోలీసులు



2లో



2లో

# నా కారునే ఆపుతారా?

- టోల్ ప్లాజా సిబ్బందిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాడి..
- మంచిర్యాల జిల్లా మందమర్రి టోల్ ప్లాజా వద్ద ఘటన
- నిన్న రాత్రి టోల్ ప్లాజా మీదుగా వెళ్లిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- రూట్ క్లియర్ చేయకపోవడంతో కారు దిగివచ్చి సిబ్బందిపై చేయి చేసుకున్న ఎమ్మెల్యే

# కుప్పంలో బాబు అడ్డగింత

**టీడీపీ శ్రేణుల ఆందోళన.. పోలీసుల తీరుపై మండిపడ్డ చంద్రబాబు**



కుప్పం,జనవరి4(యదార్థవాది): టీడీపీఅధినేత నారా చంద్రబాబు నాయడు కుప్పం పర్యటనలో తీవ్ర ఉద్రికత్త నెలకొంది. కర్ణాటక సరిహద్దు పెద్దూరుకు చేరుకున్న చంద్రబాబును పోలీసులు అడ్డుకున్నారు. రోడ్‌షో, సభకు అనుమతి లేదంటూ అడ్డుకోవడంతో పోలీసులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల నోటీసులు తీసుకునేందుకు నిరాకరించారు. కట్టలు తెంచుకున్న ఆవేశంతో పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఎందుకు అనుమతి ఇవ్వరంటూ పోలీసులను ఆయన నిలదీశారు. పోలీసుల వైఖరికి నిరసనగా టీడీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. 'కుప్పం గడ్డ.. చంద్రబాబు అడ్డా' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబును అడ్డుకున్న పెద్దూరుకు టీడీపీ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. కాగా ముందుస్తుగానే ఈ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రికత్త నెలకొంది. టిడిపి మిగతా2లో

## సైకో సీఎం జగన్ ఇంటికి పోవడం ఖాయం

- పెద్దూరులో ఇంటింటికీ చంద్రబాబు పాదయాత్ర
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు



కుప్పం పర్యటనకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబును పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ర్యాలీకి అనుమతి లేదని వారు ఆయనను నిలువరించారు. ఈ సందర్భంగా పోలీసులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్లు మిగతా2లో

మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో బయటికి వచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు న్యాయమూర్తి నాగేశ్వరరావు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ. 50 వేలు వంతున ఇద్దరు వ్యక్తులు పూచీకత్తులు పెట్టాలని ఆదేశించారు. సాక్షులతో మాట్లాడటం గానీ, వారిని బెదిరించడం గానీ చేయకూడదని వార్నింగ్ ఇచ్చారు. పాస్ పోర్టు స్వాధీనం చేసుకోవాలని పోలీసులను ఆదేశించారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు,విదేశాలకు వెళ్లకూడదని షరతు విధించారు. తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన సుబ్రమణ్యంను మాట్లాడాలని అనంతబాబు తీసుకెళ్లారు. తనకు ఇవ్వాల్సిన డబ్బులను తిరిగి ఇవ్వక పోవడంతో డ్రైవర్‌పై దాడి చేసి, హత్య చేశారనే ఆరోపణలు ఉన్నాయి. తానే స్వయంగా తన కారులో సుబ్రమణ్యం డెడ్ బాడీని అతని ఇంటి వద్ద వదిలేశారు. అక్కడ కుటుంబ సభ్యులు తనతో వాగ్వాదానికి దిగడంతో, తన కారుని అక్కడే వదిలేసి అనంత బాబు వెళ్లిపోయారు. ఈ ఘటనలో పోలీసులు అనంతబాబుని అదుపులోకి తీసుకున్నారు. గతేడాది మే 23వ తేదీ నుంచి మొన్నటిదాకా ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులోనే ఉన్నారు.

## వైయస్సార్ తరహాలో... అధికారం సాధించాలి

మొదటిపేజీ తరువాయి..
సాధించుకోలేదని చెప్పారు. అందమైన అబద్దాలతో ప్రజలను కేసీఆర్ మోసం చేసిండని రేవంత్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే కేసీఆర్ ప్రజలను నయవంచన చేస్తున్నాడని రేవంత్ ఆరోపించారు. తొలుత ప్రసంగించిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ ప్రస్తావన తీసుకువచ్చారు. 2003లో చేసిన పాదయాత్రను ప్రస్తావించారు. మళ్లీ ఆ తరహాలో పోరాటం చేసి.. పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అని ఆయన చెప్పారు. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దలంతా ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఇక రేవంత్ కామెంట్స్‌కు పరోక్షంగా సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. ఆ రోజుల్లో వైఎస్ఆర్ పాదయాత్ర ఓ సంచలనం అంటూనే, అప్పుడు ఆయన వెంట తామంతా కలిసి నడిచామన్నారు. ఆ రోజు వైఎస్ తో కలిసిన నడిచిన సీనియర్ల పేర్లను ఒక్కొక్కటిగా చదివి వినిపించారు. తామంతా అప్పటి నుంచి పార్టీలోనే ఉన్నామని స్పష్టం చేయడం ఆయన మొదటి ఉద్దేశం. అంటే రేవంత్ రెడ్డి మధ్యలో పార్టీలోకి వచ్చారని పరోక్షంగా చెప్పేశారు. ఇక భట్టి ఇండైరెక్ట్‌గా చెప్పిన మరో అంశం అప్పట్లో వైఎస్ అందరినీ కలుపుకొని పోయేవారని, అందుకే తామంతా ఆయన వెంట నడిచామన్నారు. కానీ ఇప్పుడు పార్టీలో ఆ పరిస్థితి లేదన్నదే ఆయన ఉద్దేశం అన్న చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. ఇప్పటికే పలువురు సీనియర్లు మీటింగ్‌కు రాకపోవడం ఓ రచ్చగా మారింది. ఇప్పుడు వైఎస్ఆర్ కేంద్రంగా రేవంత్, భట్టి విక్రమార్క మధ్య పరోక్షంగా నడిచిన ఈ డైలాగ్ వార్ కూడా పార్టీ శ్రేణుల్లో ఓ చర్చగా మారిపోయింది. ఇదిలావుంటే కాంగ్రెస్ నేతల చేతులే కాదు తమ మనసులు కూడా కలవాలని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ ను నిర్విఘ్నంగా కొనసాగించాలని ఆయన తెలిపారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన జానారెడ్డి, కాంగ్రెస్ నేతల చేతులే కాదు.1. అందరి మనసులు కూడా కలవాలని సూచించారు. రాష్ట్రంలో నేతల మనసులు కలిసే దిశగా అందరూ ప్రయత్నించాలని చెప్పారు. ఎన్నో ఆయాస ప్రయాసలను భరించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. మరో పది నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్నాయని పార్టీ నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని జానారెడ్డి సూచించారు. బీఆర్ఎస్ ఆగడాలను ఎండగట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ను గెలిపించేందుకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారని అన్నారు. కార్యకర్తల కష్టాలకు ముగింపు పలికే బాధ్యత అందరి మీద ఉందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గ్రామగ్రామాన కరపత్రాల ద్వారా లోకల్ ఛార్జ్ షీట్ లతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జానారెడ్డి సూచించారు.

## తెలంగాణలోకి కరోనా ఎక్స్‌బీబీ15 వేరియంట్

మొదటిపేజీ తరువాయి..
కర్ణాటకలో వెలుగు చూడగా, తాజాగా తెలంగాణలో కూడా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. డిసెంబర్–జనవరి 2 మధ్య దేశంలో ఆరు ఎక్స్ బీబీ 15 ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. తొలిసారి ఎక్స్ బీబీ 15ని న్యూయార్క్‌లో గుర్తించిన జేపీ వీలాండ్ సహా ఇతర జన్యు శాస్త్రవేత్తలు దీని గురించి చెబుతూ ఇది వైరస్ ను వేగంగా వ్యాప్తి చేసే వేరియంట్ అని, దీనివల్ల కరోనా వేవ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్స్ బీబీ 15 అనేక ముఖ్యమైన ఉత్పరివర్తనాలను పొందడం వలన ఇది ఇప్పటి వరకు అత్యంత రోగ నిరోధక శక్తి కలిగిన వేరియంట్ గా మారిందని చెబుతున్నారు. మునుపటి ఒమిక్రాన్ వేరియంట్‌ల కంటే చాలా వేగంగా వ్యాప్తి చెందగల సామర్థ్యాన్ని ఇది కలిగి ఉంది. ఎక్స్ బీబీ 15 వల్ల అమెరికాలో చాలా మంది ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. వారం వ్యవధిలోనే అమెరికాతో పాటు ఇంగ్లండ్ లో 40 శాతానికి పైగా కొవిడ్ వ్యాప్తికి ఈ వేరియంట్ కారణం అయిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వేగంగా సోకే అవకాశం ఉన్నందున జన్యు శాస్త్రవేత్తలు దీనిని అనధికారికంగా సముద్ర రాక్షసుడు, 'క్రాకెన్' అని పిలవడం ప్రారంభించారు.

## కుప్పంలో బాబు అడ్డగింత

మొదటిపేజీ తరువాయి..
అధినేత చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం నియోజకవర్గం చేరుకున్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న చంద్రబాబు రోడ్డుమార్గంలో కుప్పంకు బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దు పెద్దూరుకు చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో చంద్రబాబు వద్దకు చేరుకున్న పోలీసులు, రోడ్లపై ర్యాలీకి అనుమతి లేదని, రోడ్ షోను నిలిపివేయాలని కోరారు. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు వాహనం నుంచి కిందకు దిగారు. ఈ క్రమంలోనే చంద్రబాబుకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## సైకో సీఎం జగన్ ఇంటికి పోవడం ఖాయం

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని ఆపుతారా? అని ప్రశ్నించారు. అనంతరం ఆయన పాదయాత్రగా బయల్దేరారు. పెద్దూరు గ్రామంలో ఆయన పాదయాత్రగా నడుస్తున్నారు. మరోవైపు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచాలని.. జగన్ నియంతృత్వ ధోరణిని, ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఎన్నికల తర్వాత జగన్ ఇంటికి పోతాడని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. సభలు, ర్యాలీలను నిర్వహించకుండా ఏ చట్టం ప్రకారం జీవో1ని తెచ్చారో చెప్పాలని చంద్రబాబు అడిగారు. ఇది ప్రజలు, ప్రజాస్వామ్యం గొంతుకను నొక్కడమేనని... ఇలాంటివాటిని సాగనివ్వబోనని అన్నారు. తన రోడ్డు షోలపై ఏ చట్టం కింద పోలీసులు అభ్యంతరం చెపుతున్నారని ప్రశ్నించారు.

చెన్నయ్య మంచిర్యాల జిల్లా మందమర్రి టోల్‌ప్లాజా సిబ్బందిపై దాడికి దిగారు. గత నెలలో ప్రారంభమైన మందమర్రి టోల్‌ప్లాజా వద్ద వాహనదారుల నుంచి సిబ్బంది టోల్ రుసుము వసూలు చేస్తున్నారు. మంగళవారం రాత్రి దిగారు. దీంతో, సిబ్బంది అక్కడ నుంచి పారి పోయారు. సీసీటీవీల్లో రికార్డయిన దాడి దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రోటోకాల్ ప్రకారం తన కారు వచ్చి నప్పుడు రూట్ క్లియర్ చేయడంలో అక్కడి చేసి మార్గంలోకి ఎమ్మెల్యే కారు రావడం వల్ల ఆలస్యం అయిందని టోల్ ప్లాజా సిబ్బంది చెబుతున్నారు. కాగా, ఈ ఘటనపై ఇప్పటిదాకా ఎవ్వరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

# ఇక గ్రామ సచివాలయాల్లో స్పందన

మొదటిపేజీ తరువాయి..
ఆ లక్ష్యాలను అందుకోగలం. క్షేత్రస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు, సుస్థిర ప్రగతి లక్ష్యాలను అందుకోగలం. లేకపోతే ఆ లక్ష్యాల సాధనలో పురోగతి కనిపించదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో దేశంలో ఏపీ నంబర్‌వన్‌గా నిలవాలి. అలాగే సచివాలయాల్లో సాంకేతిక పరికరాల విషయంలో ఎలాంటి లోపం ఉండకూడదు. టెక్నాలజీ పరంగా, సాంకేతిక పరికరాల పరంగా వారికి లోటు ఉండకూడదు. నిరంతరం టెక్నాలజీని అప్‌డేట్ చేయాలి, వారిని అప్‌డేట్‌గా ఉంచాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోండి. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయండి. గత నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టారని మంచి పేరు వచ్చింది. మళ్లీ ఎలాంటి లోపం లేకుండా సమర్థవంతంగా వీరి నియామక ప్రక్రియను చేపట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి ఖాళీల వివరాలను సేకరిస్తున్నామని.. అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామ సచివాలయాలను వైర్డ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్బీకేలు, విలేజ్ సెక్రటేరియట్స్‌లో కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్‌వాడీలను కూడా సచివాలయాల పర్యవేక్షణలోకి తీసుకురావాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

# ఆటో స్టాటర్లను తొలగించిన విద్యుత్ అధికారులు

### అడ్డుకున్న రైతులు

పినపాక జనవరి 4(యదార్థవాది) విద్యుత్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రైతులు పొలాల్లో మోటార్లకు అమర్చిన ఆటో స్టాటర్లను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులు పొలాల్లో తిరుగుతూ ఆటో స్టాటర్లను తొలగిస్తున్నారు. ఈ క్రమంలో పినపాక మండలం రాయిగూడెం, జానంపేట గ్రామంలో ఆటో స్టాటర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ అధికారులను రాయిగూడెం రైతులు అడ్డుకున్నారు. స్టార్టర్లను తొలగిస్తే తమ పొలాలు ఎండిపోయే అవకాశం ఉందని, విద్యుత్ కు అంతరాయం కలిగిన ప్రతిసారి పొలాల వద్దకు వెళ్లి మోటర్ ఆన్ చేయాలంటే ఇబ్బంది అవుతుందని రైతులు తెలియజేశారు. చిన్న సన్నకారు రైతులు కావడం వల్ల రెండు మూడు చోట్ల తక్కువ మోతాదులో పొలం ఉండటం వల్ల అన్నిచోట్లకు తిరగలేమని రైతులు తెలియజేశారు. ఆటో స్టార్ట్ ను తొలగిస్తే ఇక్కడ నుండి అధికారులను కదలనివ్వమని విద్యుత్ శాఖ ఏఈ కావ్య, అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, లైన్మెన్ తో పాటు సహాయక విద్యుత్ సిబ్బందిని అడ్డుకున్నారు. 24 గంటల విద్యుత్ సౌకర్యాన్ని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ



ప్రకారం ఇచ్చి ఆటో స్టార్టర్లు తొలగించాలని వారు కోరారు. ఏఈ కావ్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులను అక్కడ నుంచి చెదరగొట్టారు. అధికారుల విధులకు అడ్డంపడితే కేసులు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రైతులు తమను ఇబ్బంది పెట్టవద్దని అధికారులను, పోలీసులను వేడుకున్నారు. తొలగించిన ఆటో స్టాటర్లను తీసుకొని మేము కేసులకైనా సిద్ధంగా ఉంటామని అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో స్టార్టర్లు లేకపోతే మా పొలాలు మొత్తం ఎండిపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు తెలియజేశారు. లేదా ఈ పంట వెయ్యవద్దని ముఖ్య మంత్రి తెలియజేయాలని కోరారు.

# రొయ్యలకు బీసీ రత్న అవార్డు



మల్కాజిగిరి జనవరి 4.(యదార్థవాది) తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణ మూర్తికి తెలంగాణ మహజన సాహిత్య అకాడమీ అవార్డు నిచ్చింది. రాష్ట్ర కన్వీనర్ కాముల్ల ఐలన్న ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రముఖ కవి, జర్నలిస్ట్ సతీష్ చందర్, ఎమ్మెల్సీ, కవి, ప్రముఖ వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార అవార్డు గ్రహీత పసునూరి రవీందర్, తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటే శ్వర్లు, ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేతుల మీదుగా వగ్గు చంద్ర శేఖర్ రావు బీసీ రత్న అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి,తనకు బీసీ రత్న అవార్డు ఇచ్చినందుకు తెలంగాణ మహజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కన్వీనర్ కాముల్ల ఐలన్న కు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు అందచేస్తానని రొయ్యల కృష్ణ మూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరకల అనిల్ కుమార్ భూమా విజయ్ పాల్ పసుల కృష్ణ, కాసుల రవి, పంతుల శ్రీనివాస్ గుండ్ల నరేష్, మాచర్ల సాయి కుమార్ ఇండ్ల రాజు, దశరథ్ పరశురామ్, శారదా విజయ, నాయిని స్వామి, మల్లం నవీన్ పట్టిపల్లి నర్సింహా, మహ్మద్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

మల్కాజిగిరి జనవరి 4(యదార్థవాది) అంధుల లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలి 214వ జయంతిని బుధవారం మల్కాజిగిరి వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ చిన్నతనంలో చూపు కొలిపోయినప్పటికి, ఏ మాత్రం కుంగిపోకుండా అంధుల కోసం ప్రత్యేకంగా లిపిని కనుగొన్నారని చెప్పారు. దాని వల్ల ఈ రోజు చూపు లేని వారు ఉన్నతమైన స్థానంలో ఉన్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఇంచార్జి కేశపగ.రాంచందర్ ఉపాధ్యక్షుడు నర్సింహ వికలాంగుల వి.ఆర్.పి.దాసరి.బాబు అర్.పి.రాములు తదితరులు పాల్గొన్నారు.



# కవి విపంచి అవార్డు అందుకున్న కవయిత్రి

జడ్చర్ల జనవరి 4 (యదార్థవాది) జడ్చర్ల నియోజకవర్గం ఎంపీడీవో కార్యలయంలో సావిత్రి బాయ్ జ్యోతీరావు పూలే ఫౌండేషన్ వారు నిర్వహించిన సావిత్రి బాయ్ జయంతి సందర్భంగా 100 మంది కవులకు కవి విపంచి, వివిధ రంగాలకు చెందిన వారికి జ్యోతిరావు పూలే అవార్డును అందజేశారు. ఈ సందరభంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పాల్గొని తన కవితా గానం చేసినందుకు గాను కవయిత్రి, రచయిత్రి, జనర్నలిస్టు, సంఘసేవకురాలు ఎస్. కే. అమీనా కలందర్ కు కవి విపంచి అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, వివిధ రంగాలకు చెందిన వారు, సావిత్రి బాయిపూలే ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మీనగ బోయ గోపీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని సావిత్రి బాయ్ పూలే ఫౌండేషన్ వారు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి,, యువతకు స్ఫూర్తిని అందించాలని కవయిత్రి అమీనా అన్నారు.



చేయడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు పాల్పడిన వృద్ధురాలిని మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ కు చెందిన మారెమ్మ (70) గా గుర్తించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. మారెమ్మ ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే, ఆమె హైదరాబాద్ కు ఎందుకు వచ్చింది, ఎవరు తీసుకొచ్చారు, ఆత్మహత్య చేసుకోవడానికి కారణమేంటనే వివరాలను ఆరా తీస్తున్నట్లు పోలీసులు చెప్పారు. మారెమ్మ ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు సనత్ నగర్ పోలీసులు వివరించారు.

## హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడుల కలకలం

మొదటిపేజీ తరువాయి..
కార్యాలయానికి బుధవారం ఉదయాన్నే చేరుకున్న ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 18 చోట్ల ఏకకాలంలో ఐటీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్సెల్ కంపెనీ కార్యకలాపాలు చెన్నై కేంద్రంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం నుంచే దేశవ్యాప్తంగా ఏకకాలంలో 18 చోట్ల దాడులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలు, గతంలో లావాదేవీలు తదితర వివరాలను ఐటీ అధికారులు సేకరిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎక్సెల్ కార్యాలయానికి భారీగా చేరుకున్న సిబ్బంది.. సోదాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఇన్‌కమ్ టాక్స్‌కు సంబంధించి అవకతవకలు జరిగినట్లు సమాచారం.. దీంతోనే ఐటీ దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. గా.. హైదరాబాద్‌లో ఇటీవలనే.. ఓ మంత్రి, పలువురు పారిశ్రామికవేత్తల ఇళ్లపై ఐటీ దాడులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఐటీ దాడుల వార్తల నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, రాజకీయ నాయకుల్లో టెన్షన్ నెలకొంది.

## మీర్పేట్ పోలీసులకు సన్మానం



బాలాపూర్ జనవరి4(యదార్థవాది) రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన ఉత్తమ పోలీస్ స్టేషన్ లలో మీర్పెట పిఎస్ కు అవార్డు లభించినందుకు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దాసరి బాబు మీర్పేట్ ఆధ్వర్యంలో సీ ఐ మహేందర్ రెడ్డి, ఎస్ ఐ లను ఘనంగా సన్మానించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. నర్సింహ, డి అరవింద్ బీ దయాకర్, ప్రభాకర్ సుధాకర్, జంగయ్య నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అండగా కోర్టు తీర్పు

### పరిహారం చెల్లించనందుకు కలెక్టరేట్ ఆస్తుల జప్తుకు ఆదేశాలు

నిజామాబాద్.జనవరి4(యదార్థవాది) ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు అండగా నిజామాబాద్ జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్ రావు తీర్పు వెలువరించారు. బాల్కొండ ప్రాంత రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వని కారణంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆస్తులను జప్తు చేయాలని సంచలన తీర్పు వెల్లడిరచారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాల్కొండ ప్రాంత రైతులు తమకు నష్ట పరిహారం ఇవ్వాలని 2012 ఆగస్టు 13వ తేదీన నిజామాబాద్ కోర్టును ఆశ్రయించారు. బాధితులకు రూ.62,85,180 నష్టపరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 24 అక్టోబర్ 2019లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.51,13,350 మాత్రమే అధికారులు జమ చేశారు. తిరిగి బాధితులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పును అమలు చేయనందున జిల్లా కలెక్టరేట్ ఆస్తులను జప్తు చేయాలని నిజామాబాద్ జిల్లా అదనపు జడ్జి శ్రీనివాసరావు తీర్పునిచ్చారు.



**శ్రీకాళహస్తి, జనవరి 4 (యదార్థవాది) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ గుంటూరు ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర ఆలయాకి విచ్చేశారు. దక్షిణ గాలి గోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి ప్రత్యేక రాహుకేతు పూజ, స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద శ్రీకాళహస్తీశ్వర ఆలయ శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవారి తీర్థప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సతీష్ మాలిక్ శ్రీనివాసరాజు,సుదర్శన్ పాల్గొన్నారు.

## సోమన్నకు కొబ్బరి చిప్పల వేలం ద్వారా లక్షల ఆదాయం



**పాలకుర్తి, జనవరి 4 (యదార్థవాది) :** పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకోను హక్కు బహిరంగ వేలంపాట ద్వారా రూ2,03,000 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నందూరి రజనీకుమారి తెలిపారు. దేవస్థాన కళ్యాణ మండపంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకోను బహిరంగ వేలంపాట నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రం చెందిన మామిండ్ల.శోభన్ బాబు రూ.2,03,000ల హెచ్చు పాట పాడి కొబ్బరి చిప్పలు పోగుచేసుకోను హక్కు దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు. దేవాలయంలో నిలువ ఉన్న కొబ్బరి కుడుకలు క్వింటాకు రూ5,600 చొప్పున స్టేషన్ ఘనపూర్‌కు చెందిన చిలువేరు.సత్యనారాయణ హెచ్చు పాటపాడి పొందారు. ఈ వేలంపాటలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి,డివిఆర్ శర్మ ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, జనవరి 04 (యదార్థవాది)** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో మండల్ రిసోర్స్ సెంటర్ ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ 2023 వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి మండల నోడల్ ఆఫీసర్ యాకయ్య పాలకుర్తి గ్రామ సర్పంచ్ వి యాకాంతరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ప్రత్యేక అతిథిగా వచ్చిన జిల్లా ఉపాధ్యక్షురాలు టీ హేమలత మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య మాట్లాడుతూ 370 పై ఏర్పడ్డ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి చీరాల రమేష్ గంధసిరి ప్రసాద్ ఆర్ ప్రసాద్ ఆర్ సరస్వతి వై విజయ రాణి కే అశోక్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శాగా నర్సయ్య జిల్లా అకాడమిక్ సెల్ సభ్యులు తోట వెంకట్ వంగా నాగరాజులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి..

**దేవరుప్పుల, జనవరి 4 (యదార్థవాది) :** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన జక్కుల కుమార్,జక్కుల మహేష్ సోదరులు సంయుక్తంగా కలిసి జనగామ, స్టేషన్ ఘన్పూర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి మహేంద్ర&మహేంద్ర ట్రాక్ స్టార్ షోరూమ్ 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగాఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

2000 ఉన్న పింఛన్లు 27 50 రూపాయల పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, మొలక రాజారెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, పెట్టికోట కె.వి శివారెడ్డి, రామ శంకర్ రెడ్డి, బి మహేశ్వర్ రెడ్డి, డి దస్తగిరి, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, దండే వెంకట శేశిరెడ్డి, గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, చిన్న బాబు, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,కెపి బాబు,పెద్దిరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సావిత్రి బాయి పూలే



**సత్తనపల్లి, జనవరి 4 (యదార్థవాది) :** భారతదేశంలో మహిళల బతుకుల సమూలమైన మార్పుకు బీజం పడిందని అచ్చం పేట కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జోస్ట దీప్తి అన్నారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలు అచ్చం పేట కస్తూరిభాయి పాఠశాలలో నిర్వహించారు. ఈ పందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో మొట్టమొదట బాలికల పాఠశాలను 18 48 జనవరి 1న మహారాష్ట్రలోని పూణేలో ప్రారంభించారని తెలిపారు. ఆ రోజు నుంచి క్రమక్రమంగా ఆడపిల్లల చదువు కోసం ప్రారంభించారని ప్రతి ఆడపిల్లకు పాఠశాలలో చదువుని అందించాలని పాఠశాలల ప్రారంభానికి ముందు మహిళలకు చదువుకునే హక్కు లేదని వంట ఇంటికే పరిమితం అని మహిళలు చదువుకున్నచో బుద్ధిలేని వారు అవుతారనే ఆచారం ఉండేదని అలాంటి బానిస సంకెళ్ళను తెంచటానికి మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కస్తూరిబాయ్ గాంధీ జూనియర్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే తెలియజేయండి



**చిలకలూరిపేట, జనవరి 4 (యదార్థవాది)** ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ముఖ్య అతిధిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ మన దేశములోని మహిళలకు సావిత్రిబాయి పూలే జీవితం ఒక ఆదర్శమని అన్నారు. కారోనా లాక్ డౌన్ లో ఎక్కువగా ఇబ్బందులకు గురైంది ప్రవేట్ టీచర్స్,లెక్చరర్స్ అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏమైనా సమస్యలు ఉంటే మా ఫౌండేషన్ కు తెలియజేస్తే, వారికి మేము అండగా ఉంటామని జాన్ సైదా అన్నారు.ముందుగా ప్రముఖ గాయిని దేవరకొండ భారతి ప్రవేట్ టీచర్స్ పోరాటాల గురుంచి ఒక పాట పాడారు.అసోసియేషన్ అధ్యక్షులు జాఫర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాస్టర్ మైండ్ తమీమ్, చల్లా యజ్ఞేశ్వర రెడ్డి, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్,గొంటు శ్రీనివాసరెడ్డి, బి వి రెడ్డి, షేక్ కరిముల్లా, కారసాల భాస్కరరెడ్డి,షేక్ జబ్బార్ ఉపాధ్యాయ,ఉపధ్యాయనీయులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్దే ధ్యేయంగా కౌన్సిల్ అజెండా

### మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి, జనవరి 04 (యదార్థ వాది) :** నగర అభివృద్దే ధ్యేయంగా కౌన్సిల్ అజెండా రూపొందించాలని నగ రపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ అనుపమ అంజలి, ఉప మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ, అన్ని విభాగాల అధికారులతో ప్రీ కౌన్సిల్ మీట్ సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనుల పురోగతి, ప్రజాభివృద్ధికై చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి ఏ పనులు అవసరమో అవి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే నగరంలో 13 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం మరింత వేగంగా జరిగేలా చూడాలని, ఇందుకు నిధులు కూడానే త్వరగా విడుదల చేస్తామన్నారు. అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, సి.సి.రోడ్ల నిర్మాణానికి అంగీకరించడం జరిగుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, రామస్వామి వెంకటేష్, నరసింహాచారి, ఉమా అజయ్, గణేష్, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, కార్యదర్శి రాధిక, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిసిపి దేవకి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఆర్.ఓ.లు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, ఏ.సి.పిలు బాల సుబ్రహ్మణ్యం, షణ్ముగం, తదితరులు ఉన్నారు.

భుజం తట్టి అభినందిస్తూ ఎలా వున్నావు హర్షిత్ అంటూ యోగ క్షేమాలు అడగి తెలుసుకున్నారు.

## బాధిత కుటుంబానికి.. చెక్కును అందజేసిన గొంగిడి



**హైదరాబాద్, జనవరి 4 (యదార్థవాది)** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన ఆది భోజరాజు వెంకటమ్మ దంపతుల కుమార్తె అనూష (18) ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుంది. బిఆర్ఎస్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొంగు శ్రీశైలం యాదవ్ చొరవతో ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా అనూష చికిత్సకు రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బొంగు శ్రీశైలం యాదవ్ లు అనుష తండ్రి ఆదిభోజరాజుకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట్ల రవీందర్, ఎండి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డుదారులకు.. ఉచితంగా రేషన్ బియ్యం



**యాకత్ పురా, జనవరి 4 (యదార్థవాది) :** జనవరి నెలకు సంబంధించి ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు యకత్ పుర సర్కిల్ పౌరసరఫరాల శాఖ సహాయ అధికారి కుమారకుంట శ్రీనాథ్ తెలిపారు. బుధవారం దారు షిఫాలోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆహార భద్రత కార్డులోని ఒక్కొక్కరికి 5కిలోల చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంత్యోదయ ఆహార భద్రత కార్డుకు 35 కిలోల చొప్పున, అన్నపూర్ణ ఆహార భద్రత కార్డుకు 10 కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తున్నాడు తెలిపారు. అలాగే అంత్యోదయ ఆరభద్రత కార్డుకు 13.50 రూపాయల చొప్పున చొప్పున ఒక కిలో చక్కెరను, అన్ని కార్డులకు ఏడు రూపాయల కిలో చొప్పున 5 కిలోల గోధుమ లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపకార వేతనాల పంపిణీ



**చిలకలూరిపేట, జనవరి 4 (యదార్థవాది) :** ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు గత16 సంవత్సరముల నుండి చిలకలూరిపేట ఆర్య వైశ్య విద్యానిధి ఉపకారవేతనములు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో బుధవారం టి.వెంకటసాయి, పి.దీప్తిలకు రూ.17,000/-ఉపకారవేతనములు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు, కార్యదర్శి మాజేటి నరేంద్ర, పొట్టి బదరి, కెవియస్ కృష్ణుడు, నాయుడు శివ పాల్గొన్నారు.

## కోటప్పకొండలో.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నరసరావుపేట, జనవరి 4 (యదార్థవాది) :** జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రసిద్ధ క్షేత్రమైన కోటప్పకొండ క్రింద ఉన్న జలవిహార్ ప్రాంతంలోని యాంపీ థియేటర్ ఎదురుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా దాతల సహకారంతో స్టేజి నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనస భ్యులు గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం టూరిజం అధికారి జాన్ బెన్నీ, ఏ పీ డి బాలు నాయక్, పిడి జోసఫ్ కుమార్, మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్, కపిలవాయ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగ్ రుక్త దివస్ పై అవగాహన



**మనోహరాబాద్, జనవరి 4 (యదార్థవాది)** సైబర్ జాగ్ రూక్త దివస్ బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ రామాయపల్లి పాఠశాలలో ఎస్సై సందీప్ రెడ్డి సిబ్బంది కలిసి పాఠశాల విద్యార్థులకు వివిధ నేరాలపై అవగాహన కల్పించారు.లోన్ ఆప్ నేరాలు, కేవైసీ. నేరాలు,కస్టమర్‌కేర్ నేరాలు, ఆన్లైన్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తండ్రిని చంపిన తనయుని అరెస్ట్

**పాలకుర్తి, జనవరి 04 (యదార్థవాది) :** మానవత్వం మంట కలిసిపోతోంది. కన్నతల్లి తండ్రులను ఆస్తికోసం చంపుతున్న రోజులివి. జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన చిడిమిండ్ల నర్సిరెడ్డి ని(55) తను కన్న కొడుకే తండ్రిని పొలంలో హత్య చేశాడు. బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో వర్ధన్నపేట ఏసిపి ఎస్. శ్రీనివాసరావు నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ"ఈరవెన్ను గ్రామానికి చెందిన చిడిమిండ్ల నర్సిరెడ్డి వృత్తి వ్యవసాయం ఇతనికి ఇద్దరు కుమారులు ఒక కూతురు. తన భార్య 18 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోగా ఇతడికి ఉన్నఏడు ఎకరాల వ్యవసాయ భూమిని ఇద్దరి కుమారులకు చెరి సమానంగా ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున పంచి ఇచ్చాడు మిగతా 1.20 గుంటల భూమిని తన జీవన ఉపాధికి ఉంచుకున్నాడు, భూమి పంపకాల విషయంలో మృతుడి పెద్ద కుమారుడైన చిడిమిండ్ల రాజు తనకు అన్యాయం జరిగిందని మృతుని చిన్న కుమారుడైన చిడిమిండ్ల రమేష్ కి తండ్రి అనుకూలంగా భూ పంపకాలు జరపాడని పలుమార్లు తన తండ్రితో గొడవలు పెట్టుకొని గ్రామములో పంచాయతీలు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇదే క్రమంలో 28 - 12-2022 రోజున వ్యవసాయ భూమి వద్ద నీటి వాటా విషయంలో తండ్రితో మృతుడి చిన్న కొడుకు రమేష్ తో పెద్ద కుమారుడు రాజు గొడవ పడితే అక్కడ ఉన్న ఇరుగుపొరుగు వారు ఆ గొడవను ఆపి ఇరు వర్గాలకు సర్ది చెప్పి గొడవను శాతింపచేశారు. అది మనసులో పెట్టుకున్న మృతుడి పెద్ద




కుమారుడు రాజు తన తండ్రి ఉన్నన్ని రోజులు తనకు న్యాయం జరగదని తన తండ్రిని ఎలాగైనా చంపితే ఈ సమస్య కు పరిష్కారం దొరుకుతుంది అని ఆలోచించి మధ్యాహ్నం సమయంలో తండ్రి ఒంటరిగా వ్యవసాయ భూమి వద్ద పనులు చేస్తుండగా రాజు అక్కడికి వెళ్లి ఒంటరిగా ఉన్న తండ్రిని గమనించి అతని వద్దకు వెళ్లి తగాదా పెట్టుకుని అదే అదనుగా భావించి అతని పొలం గట్టు పై నుండి నారుమడిలోకి తోసి కిందపడి ఉన్న తన తండ్రి పై ఒక్కసారిగా మీదకి దూకి తన చేతులతో తండ్రి యొక్క మొహం పై రక్తం వచ్చేలా పిడిగుద్దులు గుద్దుతూ గొంతు నలిమి చంపేయడం జరిగిందన్నారు. తండ్రి చనిపోయాడని గ్రహించిన రాజు ఎవరి కంటపడకుండా అక్కడ నుండిపారిపోయి తను కిరాయికి ఉంటున్న ఇంటికి వెళ్లి తన దుస్తులకు అంటిన బురద రక్తపు మరకలు కనబడితే ఎవరికైనా అనుమానం వస్తుందని ఆ దుస్తులను ఇంటి బయట విడిచి తన భార్యకు తెలియకుండా తన ఇంటి వద్దనే దాచిపెట్టాడన్నారు. తన భార్యకు అనుమానం రాకుండా తను వేరే పనిమీద బయటకు వెళ్తున్నట్టుగా చెప్పి ఆరోజు నుండి బయట తిరుగుతూ కాలం గడపడం జరిగిందని, ఈ సంఘటన జరిగిన మొదటి రోజు తనతండ్రి చనిపోయిన విషయం మీద కేసు నమోదు అయిందని తెలుసుకొని ఆ రోజు నుండి ఈరోజు వరకు తనకు తెలిసిన వారి ఇళ్లల్లో కాలాన్ని గడిపి చివరికి తన భార్య పిల్లలకు విషయం చెప్పి ఏ విధంగానైనా సహాయం పొందాలనే ఉద్దేశంతో పాలకుర్తికి వచ్చాడన్నారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పాలకుర్తి సిఐ విశ్వేశ్వర్ తన సిబ్బందితో రాజును పట్టుకొని విచారించగా రాజు తను నేరం చేసినట్టు ఒప్పుకున్నాడని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించి అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసి అరెస్టు జైలుకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ ఎస్సై శ్రీకాంత్ కానిస్టేబుల్ నరేష్, రాజేందర్, సోమేశ్, శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

